




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 41 ఆదివారం 9-02-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## ఇలా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి

- అప్పుడు కూటమి ఏర్పాటు అవసరమేముంది
- ఢిల్లీ ఫలితాల తీరుపై కాశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా
- ఆప్, కాంగ్రెస్‌ల తీరుపై అసహనం



**శ్రీనగర్,ఫిబ్రవరి8:** దేశవ్యాప్తంగా ఉత్కంఠ రేపిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగానే ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్‌ను దాటి దూసుకుపోతోంది. అధికార ఆమ్‌ఆద్మ ఓడిపోగా, కాంగ్రెస్ పార్టీ ఖాతా కూడా తెరవలేదు. దీనిపై జమ్మూకశ్మీర్ ముఖ్య మంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ ఆప్, కాంగ్రెస్‌లకు చురకలు అంటించారు. దిల్లీలో బలం ఉన్న ఆప్‌కు కాంగ్రెస్ సహకరించలేదని, అందువల్లే ఎన్నికల ఫలితాల్లో వెనకబడిపోతున్నారని మండిపడ్డారు. ఇంకా మీలో మీరే కొట్టుకుంటూ ఉండండి అంటూ వారి తీరుపై అసహనం వ్యక్తంచేశారు. దిల్లీ ఎన్నికల విషయంలో 'ఇండియా' కూటమిలో భాగమైన కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ పార్టీల మధ్య విభేదాలు తలెత్తాయి. దాంతో ఇరుపార్టీలు వేరువేరుగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించాయి. అంతేకాకుండా ఎన్నికల ప్రచారాల సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆప్‌పై పలు ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఇండియా కూటమికి ప్రాముఖ్యం తగ్గిపోయిందంటూ ఆప్ సహా కూటమి నేతలు అసహనం వ్యక్తంచేశారు. దీనివల్ల ఆగ్రహానికి గురైన ఒమర్‌అబ్దుల్లా కలసికట్టుగా లేకపోతే కూటమికి ముగింపు పలకాలంటూ వ్యాఖ్యానించారు.

# ఢిల్లీ పీఠంపై కమలదళం

## ఇక డబుల్ ఇంజిన్ సర్కార్‌కు రంగం సిద్ధం

- ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ఢిల్లీ ప్రజలు
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సిఎం అతిషి
- ఖాతా కూడా తెరవని కాంగ్రెస్ పార్టీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాలైంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బిజెపి అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బిజెపి మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ఎక్కడా ఖాతా తెరవలేదు. పోటీ బిజెపి, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బిజెపి హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ప్రకటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే..ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజీవ్రాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు.




## ఢిల్లీ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

- అవినీతిపై తమ పోరాటం
- కొనసాగుతుందన్న రాహుల్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. ప్రజల తీర్పును గౌరవిస్తామని చెప్పారు. ఢిల్లీ ప్రజల హక్కులు,అభివృద్ధి కోసం కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. ఢిల్లీ కాలుష్యం,ధరల పెరుగుదల, అవినీతిపై తమ పోరాటం కొనసాగుందని ట్వీట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. 70 అసెంబ్లీ సీట్లున్న ఢిల్లీలో బీజేపీ 48 సీట్లు గెలుచుకోగా.. ఆప్ 22 స్థానాలతో సరిపెట్టుకుంది. కాంగ్రెస్ ఒక్క సీటు కూడా గెలవలేదు. కాంగ్రెస్ వరుసగా 2015, 2020 , 2025లో జరిగిన మూడు ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేదు. ఢిల్లీలో ఆప్,కాంగ్రెస్ విడిగా పోటీచేయడం వల్లే ప్రతిపక్షాల ఓట్లు చీలి బీజేపీ గెలిచిందనే చర్చ కూడా జరుగుతోంది. 11 స్థానాల్లో బీజేపీ అభ్యర్థుల ఆధిక్యం కంటే కాంగ్రెస్ అభ్యర్థులకు ఎక్కువ ఓట్లు వచ్చాయి. దీన్ని బట్టి రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తే ఫలితం బీజేపీకి వ్యతిరేకంగా ఉండేదనే వాదన వినిపిస్తోంది.

# మా రాష్ట్ర నిధులను విడుదల చేయండి

## పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారమన్‌కు భట్టి వినతి

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థికమంత్రిని ఢిల్లీ సఫ్దర్ జంగ్ రోడ్డులోని ఆమె అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు.అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్ల ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.



## కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేశ్ వర్మ

### 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** న్యూఢిల్లీ అసెంబ్లీ స్థానంలో పర్వేశ్ వర్మ 4,089 ఓట్ల భారీ ఆధిక్యంతో ఆప్ అధినేత, మాజీ సిఎం అరవింద్ కేజీవ్రాల్‌ను ఓడించారు. కాగా.. గెలుపు అనంతరం ఆయన ఓ ట్వీట్ చేశారు. హిందీలో 'జైశ్రీరామ్' అని రాసుకొచ్చారు. ప్రస్తుతంపర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ పేరు దేశ వ్యాప్తంగా సంచలనం కావడంతో ఆయన ట్వీట్ కూడా వైరల్ అవుతోంది. ఇదిలా ఉండగా.. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మను ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి పోటీదారుగా చెబుతున్నారు. ప్రవేశ్ వర్మ 1977 నవంబర్ 7న ఢిల్లీలో జన్మించారు. ఆయన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ నాయకుడు, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి దివంగత సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు. అతని తల్లి పేరు రాంప్యారి వర్మ. ప్రవేశ్ వర్మ స్వాతి సింగ్‌ను వివాహం చేసుకున్నారు. ప్రవేశ్ వర్మ తన ప్రాథమిక విద్యను ఢిల్లీ పబ్లిక్ స్కూలలో పూర్తి చేశారు. దీని తరువాత అతను కిరోరి మాల్ కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్ డిగ్రీని పొందారు. అంతర్జాతీయ వ్యాపారంలో ఎంబీఏ పూర్తి చేశారు.

## ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి

# ఢిల్లీ ప్రజలకు విముక్తి

- ఇది ఢిల్లీ ప్రజలకు ముమ్మాటికీ పండగ రోజే
- ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తాం - ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ
- జీరోతో పోటీపడ్డ ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ - బిజెపి కార్యాయలంలో విజయోత్సవ సభలో మోడీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** ఆప్ నుంచి..కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్ధిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ ..ఆప్ అరాచకాలు.. ఆడంబరాలకు ఇది అంతం అన్నారు.

## కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో


# కలపాలా?

- బిజెపి ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
- తెలంగాణ భవన్‌లో కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కెటిఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి8:** సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయిలేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని.. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి.. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా.. అర్థ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా.. కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని.. అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి



**తొలి సమయం తొర్రూరు జనవరి 8**
తొర్రూరు పట్టణంలోని గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి శాసనసభ్యురాలు యశశ్విని రెడ్డి మరియు తొర్రూరు మండలం గుడిబండ తండాలో జరిగిన వివాహ వేడుక హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు మాట్లాడుతూ వివాహం అనేది పవిత్ర బంధం అని దాంపత్య జీవితం ప్రేమ నమ్మకంతో నిండిపోవాలని ఆకాంక్షించారు పెళ్లి అనేది కుటుంబాలకు సమాజానికి మేలుకొలుపు ఈ ఆనంద క్షణాల్లో భాగమవడం తనకు ఎంతో సంతోషం కలిగిందని అన్నారు ఇట్టి వేడుకలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ దేవేందర్ రెడ్డికి పరామర్శ

### పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొలి సమయం తొర్రూరు జనవరి 8**
తొర్రూరు పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ రాస్పాండెంట్ దేవేందర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకొని ఈరోజు వారి నివాసానికి వెళ్లి పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు దేవేందర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరలో కోలుకోవాలని ఆకాంక్షించారు ఇట్టి కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వెంకటాపురంలో బిజెపి సంబరాలు



**తొలి సమయం ములుగు జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 8**
వెంకటాపురం మండలంలో శనివారం భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో ఘనవిజయం సాధించడం మళ్లీ 26 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠం దక్కించుకున్న సందర్భంగా ఢిల్లీ ప్రజలకు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూవెంకటాపురం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రామెల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడు ఉండడం చేత అంగులకు ఆర్భాటాలకు దూరంగా భారతీయ జనతా పార్టీ ఎంతో ఉత్సాహంగా మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్ మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్ కుమార్ మహిళా మోర్చా అధ్యక్షురాలు అంకాల దుర్గ గారు యువ మోర్చా నోముల శ్రీ కిషన్ కిసాన్ మోర్చా తోట సతీష్ గిరిజన మోర్చా కుంజ నరేందర్ మండల ఉపాధ్యక్షుడు చిట్టెం ఈశ్వర్ దళిత మోర్చా అధ్యక్షులు కోగిల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బ్యాడ్మింటన్ పోటీలను టాస్ వేసి ప్రారంభించిన ద జిల్లా కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్



**కొత్తగూడెం (తొలి సమయం)**
భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ సావిత్రి ఆధ్వర్యంలో జరుగుతున్న గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ 10వ రాష్ట్రస్థాయి షటిల్ వెటర్న్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 3వ రోజు క్రీడలను కాంగ్రెస్ నాయకులు లాల్ సింగ్ నాయక్ పాల్గొని టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ క్రీడలను ప్రోత్సహించడంలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుంటామని ఈ రాష్ట్ర సాయి పోటీలను కొత్తగూడెంలో నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ మధ్యకాలంలో జాతీయస్థాయి క్రీడలలో ఏజెన్సీ ప్రాంతంలో పుట్టిన క్రీడాకారులు ఘనమైన గొప్ప విజయాలు సాధించి జిల్లాకి ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చి అందరికీ ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదేవిధంగా క్రీడలలో అద్భుతంగా రాణించిన విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రం లాల్ సింగ్ నాయక్ నిర్వాహకులతో కలిసి అందించారు. అనంతరం బ్యాడ్మింటన్ నిర్వహకులు లాల్ సింగ్ నాయక్ ని శాలువాతో సన్మానించి మెమొంటును అందించారు. ఈ కార్యక్రమంలో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రాసపల్లి రాజేంద్రప్రసాద్, జిల్లా చైర్మన్ కె మహిధర్, మాలోత్ రవి, భూక్య కిరణ్, రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి శంకర్ నిర్వాహక కమిటీ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**కొత్తగూడెం (తొలిసమయం)**
కూలీలైన్ కు చెందిన వ్యాపారస్తులు ఆకుల కృష్ణ ఉమాదేవి దంపతుల కుమారుడు ఆకుల అఖిల్-మహాలక్ష్మి వివాహ వేడుకలకు హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, ప్రముఖ న్యాయవాది జీవీకే మనోహర్ నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో జర్నలిస్ట్ అఫ్జల్ పఠాన్, ఆకుల నిఖిల్, బోనగిరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పరిమి సోమశేఖర్ పుట్టినరోజు వేడుక

### పాల్గొన్న చర్ల మండల కెమిస్ట్స్

**చర్ల, ఫిబ్రవరి 08**
శనివారం చర్ల మండలంలోని కెమిస్టు అందరూ కలిసి భద్రాచలం కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ పరిమి సోమశేఖర్ పుట్టినరోజు వేడుకను చర్లమండల కెమిస్ట్ లందరూ ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో చర్ల మండల కెమిస్ట్ లందరూ పాల్గొనడం జరిగినది.

## శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో గోటి తలంబ్రాలు వొలిచే కార్యక్రమం

**చర్ల, ఫిబ్రవరి 08**
శనివారం చర్ల మండలంలోని ఆయిల్ బంక్ ఏరియాలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అక్కిరాజు వెంకటేశ్వరరావు నేతృత్వంలో భక్త మహాశయుల అందరితో కలిసి శ్రీరామనవమి కి శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణానికి గోటి తలంబ్రాలని వలిచే కార్యక్రమాన్ని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభించడం జరిగినది.ఈ సందర్భం లో ఆలయ ప్రధాన అర్చకులు అక్కిరాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భీష్మ ఏకాదశి సందర్భంగా గూటి తలంబ్రాలను భక్తులచే వలిచే కార్యక్రమం చేపట్టామని ఈరోజు నుండి శ్రీరామనవమి కి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం జరిగేంత వరకు ప్రతిరోజు అభయాంజనేయ స్వామి వారి గుడిలో గోటి తలంబ్రాలు వలిచే కార్యక్రమం ఉంటుందని కావున భక్త మహాశయులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలు పొందవలసిందిగా కోరారు .ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు అక్కిరాజు వెంకటేశ్వరరావు, ఆర్ఎంపీ డాక్టర్ సుధారాణి, సునీత ,రాధిక, పద్మ తదితర భక్తులు పాల్గొన్నారు.

## ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చావుదెబ్బ : హరీశ్‌రావు

**హైదరాబాద్,ఫిబ్రవరి8:** ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు కొట్టారని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గాడిద గుడ్డు మిగిలిందని విమర్శించారు. మొన్న హర్యానా, నిన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ ఘోర పరాజయంలో రాహుల్, రేవంత్ రెడ్డి పాత్ర అమోఘమని సెటైర్లు గుప్పించారు. ఇక్కడ హామీలు అమలు చేయకుండా, ఇతర రాష్ట్రాల్లో ప్రచారం చేసుకున్నంత మాత్రాన కాంగ్రెస్‌కు ఓట్లు పడతాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ గ్యారెంటీల నిజస్వరూపం దేశవ్యాప్తంగా బట్టబయలైందని ఆక్షేపించారు. ఢిల్లీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ఆగమాగం చేసిన కులగణన ఆ పార్టీకి బెడిసికొట్టిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పులు ఒప్పుకొని, ప్రజలకు క్షమాపణ చెప్పి కులగణను మళ్లీ నిర్వహించాలని సూచించారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేసిన తర్వాత అప్పుడు ఇతర రాష్ట్రాల్లో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేసుకోవాలని హితవు పలికారు. లేదంటే రేవంత్ ఎక్కడ అడుగుపెట్టినా ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హరీష్‌రావు హెచ్చరించారు.

## అసెంబ్లీ సాక్షిగా మాదిగలను అవమానించారు : మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్,ఫిబ్రవరి8:**నిండు అసెంబ్లీలో కేసీఆర్ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని అణగ తొక్కుతా అని అవమానిస్తే, 40 నిమి షాల ప్రసంగంలో రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్ పేరు తీయకుండా అవమానించారన్నారని, ఎన్నో ఏళ్లుగా సమాజానికి దూరంగా ఉన్న తనను నరేంద్ర మోదీ గుర్తించి గుండెలకు హత్తుకుని హృదయంలో పెట్టుకున్నారన్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తన 30 ఏళ్ల పోరాటంలో ప్రతి చోటా తనతో పాటే నడిచిందన్నారు. తన 30 ఏళ్ల పోరాటంలో జాతి కోసం కొన్ని రోజులు కష్టపడితే సమాజంలో జరిగే అనేక కష్టనష్టాలపై పోరాటం చేసిన చరిత్ర ఎమ్మార్పీఎస్‌కు ఉందని మందకృష్ణ మాదిగ అన్నారు. సమాజంలో అట్టడుగు వర్గం నుంచి వచ్చిన తమ ఉద్యమాన్ని గుర్తించి గుండెలకు హత్తుకున్న నరేంద్ర మోదీని, ఉద్యమానికి అడుగడుగున బాసటగా నిలిచిన సమాజానికి తాను రుణపడి ఉంటానని అన్నారు.

## రేఖ్య తండాలో చెక్కుల పంపిణీ



**తొలి సమయం దంతాలపల్లి మండలం ఫిబ్రవరి 8**
దంతాలపల్లి మండలం రేఖ్య తండా లో డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దంతాలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసి తోరూర్ వైస్ చైర్మన్ బట్టు నాయక్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తూర్పు తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు మోహన్, భానోత్ వెంకన్న, రూపుల తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన యాత్రకు వెళ్లిన దంతాలపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు

### -ప్రధానోపాధ్యాయులు పి వేణుమాధవ్ రెడ్డి




**తొలి సమయం దంతాలపల్లి మండలం ఫిబ్రవరి 8**
దంతాలపల్లి మండలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నుండి శనివారం ఎనిమిది,తొమ్మిది తరగతి విద్యార్థులకు ఎక్స్ ప్లోజర్ విజిట్ లో భాగంగా నాగార్జున సాగర్ కు విద్యార్థులను తీసుకు వెలకినట్లు ప్రధానోపాధ్యాయులు పి.వేణుమాధవ్ రెడ్డి తెలియజేసారు,ఈ సందర్భంగా బస్సులకు కొబ్బరికాయ కొట్టి విజ్ఞాన యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సామాజిక, విజ్ఞాన అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడం కోసం ఈ విజ్ఞాన యాత్రను ఏర్పాటు చేసినట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేందర్ గుప్త, నెహురూ రాములు,ఉపధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో బిఆర్ఎస్‌కు షాక్

### జెడ్పి మాజీ కోఆప్షన్ ఎండి మదర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**తొలి సమయం తొర్రూరు జనవరి 8**
పాలకుర్తి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎండి మదర్ ఈరోజు బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మదర్ మరికొందరు కార్యకర్తలు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్క కార్యకర్తను అందరితో సమానంగా చూసుకుంటానని ఏ ఒక్కరికి కష్టమొచ్చిన వెన్నంటే ఉంటానని తెలిపారు కొందరు కావాలని పార్టీ మీద తప్పుడు ప్రచారం చేస్తున్నారు వాటిని నమ్మశక్యం లేని విధంగా ఉంటున్నాయి కావున ఈసారి జరిగే స్థానిక ఎలక్షన్లలో పూర్తి విజయం కాంగ్రెస్ దే అని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి దరావత్ సురేష్ నాయక్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగిఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని ద్విచక్ర వాహన దారుడు మృతి

**తొలి సమయం దంతాలపల్లి మండలం ఫిబ్రవరి 8**
శనివారం రాత్రి 7 గంటల 15 నిమిషాల సమయంలో దంతాలపల్లి గ్రామ శివారు ఖమ్మం వరంగల్ హైవే రోడ్డు పైన పత్తి మిల్లు సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఇనుగుర్తి మండలం చంద్రు తండా కు చెందిన బాదావత్ వీరు %ం/శీ% సూక్య, 49 సంవత్సరాలు అను వ్యక్తి తన యొక్క సొంత మోటార్ సైకిల్ పైన వెళుతుండగా రోడ్డుపైన ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొని ఛాతిపై మరియు తలపై తీవ్రమైన గాయాలు తగిలి చనిపోవడం జరిగినదిని ఎస్సై పిల్లల రాజు తెలియజేశారు మృతుని కుమారుడు బాదావత్ సతీష్ 22 సంవత్సరాలు ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్ గుగులోతు శ్రీను %ం/శీ% వీరు హచ్చుతండ పైకేసు నమోదు చేసి, పంచనామ నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబాబాద్ హాస్పిటల్ పంపనైనది.

# కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం వివక్షతకు నిదర్శనం

**- ఎంసిపిఐ(యు) రాష్ట్ర నేత వంగల రాగసుధ - కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం-నిరసన**





**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 8:**
కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం వివక్షతకు నిదర్శనం అని శ్రామిక, సామాజిక తరగతులను విస్మరించిన కేంద్ర బడ్జెట్ను సవరించాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ డిమాండ్ చేశారు.

ఈరోజు ఎంసీపీఐయు ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను నర్సంపేట లోని మల్లంపల్లి రోడ్ లో దహనం చేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు సబ్సిడీలు రాయితీలు రుణమాఫీలు చేస్తూ ఉత్పత్తి శక్తులైన పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపే విధంగా కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టడం ఆందోళనకరమన్నారు. గతంలో సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి, రైతుల ఎరువుల సబ్సిడీకి భారీగా కోత విధించాలని జాతీయ ఆహార భద్రతకు కనీస నిధులు లేవని అలాగే మన రాష్ట్రానికి ప్రత్యేకంగా ఎలాంటి అభివృద్ధి నిధులు కేటాయించలేదని కేవలం బిజెపి ప్రభుత్వ అనుకూల స్వార్థ స్వప్రయోజనాల కోసం మాత్రమే బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని ఉద్యోగ ఉపాధి కల్పనకు ఎలాంటి ప్రణాళిక లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మహిళా స్త్రీ సంక్షేమం కోసం గతం కంటే నిధులు తగ్గించడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా తక్షణమే దేశ ప్రజల ప్రయోజనాలను రాష్ట్రాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ నాయకులు కుక్కల యాకయ్య, మోటం సురేష్,బండారి మల్లేష్, ఎండి కాజా,గడ్డం స్వరూప, పుట్టపాక సునీత, మేడిద ప్రమీల, గడ్డం నిర్మల, దుంపల్లి ప్రమీల, ఈర్ల అనుష, సతీష్, వెంకన్న, కొమ్మాలు, రజిత, పుష్ప, శ్రీను, రాజు, చంద్రకళ, అచల, ప్రభాకర్, తులసి తదితరులు పాల్గొన్నారు.

# భారీగా గుప్త నిధుల తవ్వకాలు

**ఒక జెసిబి, కారు, మూడు ద్విచక్ర వాహనాలు సీజ్**

**10 మంది నిందితులపై కేసు నమోదు...**

**ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: నర్సంపేట పోలీసులు**



**తొలి సమయం నర్సంపేట ప్రతినిధి ఫిబ్రవరి 8:**
నర్సంపేట మండల పరిధిలోని కమ్మపల్లి గ్రామానికి చెందిన రాయపురి కట్టయ్య అతని ఇంటి వెనకాల పిరడులో కొంతమంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గుప్త నిధులు తవ్వకాలను శనివారం తెల్లవారుజామున జరిపారు. గుప్తనిధుల కోసం తవ్వకాలను ఎవరైతే జరిపారో వారికోసం పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి పదిమంది తవ్వకాలను జెసిబి సహాయంతో తవ్వినట్టు వారిని గుర్తించి కేసు నమోదు నర్సంపేట పోలీసులు చేశారు.. విశ్వసనీయ సమచారం ప్రకారం కమ్మపల్లి గ్రామంలోని రాయపురి కట్టయ్య తండ్రి: మల్లయ్య గారి ఇంటి వెనకాల పెరడులో కొంత మంది వ్యక్తులు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియచేయకుండా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపినారని తెలియగా అక్కడికి వెళ్ళి పరిశీలించి చూడగా JCB సహాయం 1) రాయపురి కట్టయ్య R/o కమ్మపల్లి గ్రామం, ప్రస్తుతం శాంతినగర్ నర్సంపేట, 2) వేణు గోపాల్ R/o వరంగల్, 3) గడ్డం నరేందర్ R/o కమ్మపల్లి గ్రామం, 4) గొడుగు నగేష్ R/o మొంద్రాయి గ్రామం, 5) కన్నెబొయిన పెద్ద రాజు R/o మొంద్రాయి గ్రామం, 6) కసంమల నరేష్ R/o నాచినపల్లి గ్రామం, 7) తుమ్మ వినోద్ కుమార్ R/o శివాలయం గుడి కాశిబుగ్గ వరంగల్, 8) నాంపల్లి రామ కృష్ణ R/o కొత్తూర్ జెండా హన్మకొండ, 9) బిక్షపతి R/o వరంగల్, 10) శ్యాం మరియు మరికొంత మంది కలిసి తేది: 08.02.2025 రోజున తెల్లవారు జామున 00.10 గంటల నుండి 02.30 గంటల వరకు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ప్రభుత్వానికి తెలియచేయకుండా రాయపురి కట్టయ్య ఇంటి వెనకాల పెరడు నందు గుప్త నిధుల కోసం JCB సహాయంతో తవ్వకాలు చేయగా మండల గిర్దవార్ అయిన మొహమ్మద్ రజాక్ గారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము. ఇట్టి తవ్వకాలకు ఉపయోగించిన ఒక జెసిబి మరియు నిందితుల యొక్క ఒక కారు మూడు ద్విచక్ర వాహానాలను సీజ్ చేయనైనది . నర్సంపేట్ మండల పరిదిలో అవరైన గుప్త నిధుల కొస%శీ% తవ్వకాలు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని నర్సంపేట పోలీసులు హెచ్చరించారు.




# పాఠశాలల, వసతి గృహాల్లో స్ఫూర్తి కార్యక్రమం



**తొలి సమయం నర్సంపేట ఫిబ్రవరి 8**
వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచనల మేరకు విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినూత్న రీతిలో స్ఫూర్తి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. అందులో భాగంగా వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల బాల బాలికలు శనివారం స్ఫూర్తి కార్యక్రమాలను నిర్వహించి పిల్లలకు ఎదురయ్యే సమస్యలు పోటీ తత్వం, అడ్డంకులు, సవాళ్లు, అనుకోని పరిస్థితులు , ఒత్తిడీలు, ఎత్తుగడలు, సమయస్ఫూర్తి తదితర అంశాలపై ఒత్తిడిని జయించి సామర్థ్యాలు పెంపొందించుకోవడానికి ఈ కార్యక్రమం తోడ్పడుతుంది. యూనిసెఫ్, యునెస్కో, డబ్ల్యూహెచ్ఓ, ప్రపంచ ఆరోగ్య సంస్థ బాల బాలికల జీవన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకు రూపొందించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని ఈ స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు వివరించడం జరిగింది. దశలవారిగా జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ కార్యక్రమం స్ఫూర్తి కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. విద్యార్థులకు అనుభవం కలిగిన రిటైర్డ్ ఉపాధ్యాయులు జిల్లా అధికారుల సమన్వయంతో విద్యార్థులకు ఉద్వేగాలను ఎదుర్కొనే నైపుణ్యాలపై వివరించి వారిలో ఆత్మస్థైర్యం కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులుగా నియమించిన 14 మంది వివిధ శాఖల జిల్లా అధికారులు ఆయా పాఠశాలల వసతి గృహాల ప్రిన్సిపాల్ లు, రిటైర్డ్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం



**తొలి సమయం తొర్రూరు జనవరి 8**
పెద్ద వంగర మండల కేంద్రంలో బిజెపి ఢిల్లీ అసెంబ్లీ ఎలక్షన్లో విజయం సాధించిన సందర్భంగా పెద్దవంగర మండల పార్టీ బిజెపి సంబరాలు చేశారు, స్వీట్లు పంపిణీ చేశారు రానున్న రోజులలో సంస్థ గత ఎలక్షన్లలో బిజెపి చాలా స్థానాలలో పోటీ చేసి గెలవనుంది అని హర్షం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ అమలుకాని సంక్షేమ పథకాలు ఉన్నాయని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ ఊసే లేకుండా పోతుందని బిజెపి జిల్లా కార్యదర్శి రంగు రాము పేర్కొన్నారు ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎండి రహీం జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాము స్టేట్ కౌన్సిలర్ రచ్చ కుమార్ సోషల్ మీడియా కుక్కర్ విన్నర్ భాస్కరాచారి మండల నాయకులు దేశాట్టి వెంకట్ నారాయణ కుమార్ ఆనంద్ శంకర్ కిరణ్ హరీష్ అన్వేష్ రామకృష్ణ సాయి తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై స్పందించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు




**తొలి సమయం తొర్రూరు జనవరి 8**
తొర్రూరు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన ఎఫెక్ట్ నేటి ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి గుండుసూన రావడానికి కారణమని తెలిపారు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల అక్కడి ప్రభుత్వాలు వైఫల్యమే కారణం ఈ ఎలక్షన్ ఫలితాలతో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ప్రజలలో పోతుంది అని అన్నారు కాంగ్రెస్ పార్టీకి దేశ రాజధానిలో పరువు తీసేలా చేసింది రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు వస్తాయని హర్షం వ్యక్తం చేశారు రానున్న తెలంగాణలో లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్కు కచ్చితంగా ఎదురుదెబ్బ తగులుతదని ధీమా వ్యక్తం చేశారు కావున పార్టీ కార్యకర్తలు నేటి నుంచి ఎలాంటి రిజర్వేషన్లు వచ్చిన అందరూ సిద్ధంగా ఉండాలని సూచించారు ఈ సమావేశంలో మండల బాడీ సభ్యులు తాజా మాజీ ఎంపీటీసీ సర్పంచులు మాజీ కౌన్సిలర్లు మండల నాయకులు పాల్గొన్నారు

## "పచ్చదనం-స్వచ్ఛతనం కార్యక్రమాన్ని నిర్వహించిన పేరెంట్స్ కమిటీ."



తొలి సమయం వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి 8:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గురుకులాల్లో చేపట్టినటువంటి పచ్చదనం-స్వచ్ఛతనం కార్యక్రమాన్ని శనివారం వరంగల్ జిల్లా పర్వతగిరి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల



పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ పి.అపర్ణ పిలుపు మేరకు పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ కుమారస్వామి తో పాటు కమిటీ సభ్యులు పాల్గొని పాఠశాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి చెత్తాచెదారం లేకుండా క్లీన్ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి అపర్ణ పేరెంట్స్ కమిటీ సభ్యులందరికీ పేరుపేరు నా కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో చదువుతున్న మా పిల్లలు అన్ని రంగాల్లో చాలా ప్రతిభవంతులని ముఖ్యంగా క్రీడారంగంలో చూస్తే జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో పాల్గొని విజయాలు సాధించి, ఎన్నో పథకాలను తెచ్చారని,మీ పిల్లల భవిష్యత్తు కోసం మీ వంతు బాధ్యతగా మంచి అలవాట్లను నేర్పి సమాజంలో గుర్తింపు వచ్చే విధంగా వారిని తయారు చేయాలని అట్లాగే పేరెంట్స్ కమిటీ గురుకుల పాఠశాలకు ఒక పునాది అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆమె కోరారు.. ఈ కార్యక్రమంలో లైబ్రరీ మేడం, పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ కుమారస్వామి కమిటీసభ్యులు, పొన్నగంటి స్వామి, తనుగుల శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

### మండల విద్యాధికారి కృష్ణ హరి




**ఎల్లారెడ్డి పేట ఫి|బ్రవరి 08 :** పిల్లలకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిం చాలని ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణహరి అన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో 25 వ వార్షికోత్సవం సందర్భంగా ఫ్రి ప్రైమరీ రెండవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు శనివారం మధ్యాహ్నం నుండి రాత్రి వరకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సమావే శానికి పాఠశాల కరస్పాండెంట్ ఎండి లతీఫ్ అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథిగా ఎంఈఓ కృష్ణ హరి,ఫేరెంట్ కమిటీ తరపున బండారి బాల్ రెడ్డి , పాఠశాల నిర్వాహకురాలు ఎండి నైమా హైస్కూల్ హెచ్ఎం శరత్, ఫ్రీ ప్రైమరీ హెచ్ఎం సంతోష్ లు ఉపాధ్యాయులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు, ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంఈఓ కృష్ణ హరి మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రు లు చదువుకునే విద్యార్థులు చదువు పట్ల ఆసక్తిగా ఉండాలని అప్పుడే విద్యార్థులు సత్ ప్రవర్తన కలిగి ఉంటారన్నారు, విద్య అభివృద్ధి తో పాటు దేశం అభివృద్ధి చెందుతుందన్నారు విద్య మానవ జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశం. విద్య వల్ల మనకు జ్ఞానం, నైపుణ్యాలు, నైతికత, విలువలు, అలవాట్లు లభిస్తాయన్నారు, విద్య వల్ల వ్యక్తిగత ప్రగతి, సమాజ అభివృద్ధి, ప్రతిష్ఠాత్మకత లభిస్తాయని విద్య ప్రాముఖ్యత గురించి ఆయన వివరించారు, కరస్పాండెంట్ మొహమ్మద్ లతీఫ్, నైమా దంపతులు కష్టపడడం వల్లే పాఠశాల దినదినాభివృద్ధి చెందిందని జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు, పేరెంట్స్ కమిటీ తరపున బండారి బాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పాఠశాల లో ఉపాధ్యాయుడు ఇంటి వద్ద తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ తీసుకున్నట్లయితే పిల్లలు రాణిస్తారన్నారు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా గ్రామీణ ప్రాంతంలో విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మంచి ఫలితాలను అందిస్తుందన్నారు చదువుతో పాటు ఆటలు సంస్కృతిక కార్యక్రమాలు పోటీ పరీక్షలను విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నిర్వహిస్తుందని ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు పాఠశాల ప్రగతి నివేదికను పాఠశాల హెచ్ఎం సంతోష్ సమావేశంలో వేదికపై చదివి వినిపించారు పాఠశాల విద్యార్థులు వివిధ పాటలపై చేసిన నృత్యాలను చూసి పలువురు ప్రశంసించారు ఆ విద్యార్థులను ఎంఈఓ కృష్ణ హరి అభినందించారు

# కేజ్రీవాల్ పతనం ఓ గుణపాఠం



రాజకీయాల్లో అవినీతిని ఊడ్చేస్తానంటూ ప్రగల్భాలు పలికి ..రాజకీయంగా అందలం ఎక్కి..అవినీతిని కేరాఫ్ అడ్రస్‌గా మార్చుకున్న ఆప్ పార్టీని ఢిల్లీ ప్రజలే ఊడ్చి పడేశారు. అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన కేజ్రీవాల్ కేవలం ప్రధాని పీఠంపై కన్నేసి ఎప్పుడైతే రాజకీయాలు మొదలు పెట్టారో అప్పుడే ఆయన పతనం ప్రారంభం అయ్యిందని చెప్పాలి. అవినీతి వ్యతిరేక రాజకీయాలు కొనసాగించివుంటు కేజ్రీవాల్ రాజకీయాల్లో వజ్రంలా నిలిచేవారు. దేశ ప్రధాని పదవి కోరుకోకుండానే వచ్చేది. రాజకీయాలకు చుక్కానిగా ఉండేవారు. కానీ ఆయన ఢిల్లీలో పాగా వేయడంతోనే ఇక తనకు ఎదురులేదన్న రీతిలో అవినీతి పంకిలంలో కూరుకు పోయారు. ఆయన మంత్రులు, అనుచరులు,ఎమ్మెల్యేలు అంతా అందులో దిగబడ్డారు. యధా రాజా తథా ప్రజా..అన్న సామెతలాగా ఆయనలాగే ఆయన అనుచరగణం రాజకీయాలు నడిపింది. అవినీతి అన్నది అగ్నికణం లాంటిది. దానిని పట్టుకుని సాగాలంటే ధైర్యం కావాలి. కానీ కేజ్రీవాల్ అలాంటి ప్రయత్నాలు చేయలేదు. అందుకే పదేళ్లుగా అందలమెక్కించిన ఢిల్లీ ప్రజలు విసుగుచెంది ఊడ్చేశారు. అన్నాహజారే అవినీతి వ్యతిరేక ఉద్యమంలో చేరిన కేజ్రీవాల్ ఓటమిని ఇప్పుడు హజారేనే అభినందించే పరిస్థితి వచ్చింది. అవినీతికి దూరంగా ఉండాలని ఆయన పదేపదే హెచ్చరించినా కేజ్రీవాల్ పెడచెవిన పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలకు తానొక బ్రాండ్ అని ప్రచారం చేసుకున్న కేజ్రీవాల్ దానికి కట్టుబడి ఉండలేదు. అనేక అవినీతి కేసుల్లో తానూ, తన అనుయాయులు ఇక్కుకుని విలవిల్లాడుతూ.. కేవలంమోడీని చూపి రాజకీయం చేశారు. అరవింద్ కేజ్రీవాల్..అవినీతి మరకలతో ఇప్పుడు మరోమారు తన అదృష్టాన్ని పరీక్షించుకుని పట్టుతప్పారు.

అవినీతి చుట్టూ కేజ్రీవాల్ అల్లుకు పోయారని తెలుసుకున్న ప్రజలు ఇప్పుడు ఊడ్చేశారు. అవినీతికి వ్యతిరేకంగా జన లోక్‌పాల్ బిల్లుకోసం అన్నాహజారే నేతృత్వంలో జరిగిన ఉద్యమమే ఆమ్ ఆద్మీ పార్టీ ఆవిర్భావానికి దారితీసింది. ఢిల్లీ వీధుల్లో ఒకప్పుడు సంచలనంగా మారిన ఆప్ ఇప్పుడు అడ్రస్ గల్లంతయ్యిందనే చెప్పాలి. ఈ ఎన్నికల్లో బిజెపి బాగా కష్టపడి పనిచేసిందనే కన్నా, ఆప్ తన సైద్ధాంతికత నుంచి తప్పుకోవడమే ఓటమికి కారనమని చెప్పుకోవాలి. ప్రజలకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, ఉచిత విద్య లాంటి నినాదాలతో మార్మోగించిన కేజ్రీవాల్ అసలు సమస్యలు పక్కన పెట్టారు. ఢిల్లీ వాతావరణ కాలుష్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మంచినీటి సరఫరాకు కారణమైన యమునా నది కాలుష్యం గురించి మాట్లాడలేదు. మోడీని, బిజెపిని విమర్శిం చడమే రాజకీయంగా ముందుకు సాగారు. అందుకే పదేళ్లుగా అధికారంలో ఉన్నా..లాభం లేకుండా పోయిందని ప్రజలు ఆలోచించారు. చివరకు కేజ్రీవాల్‌ను కూడా ఓడించేలా చేశారు. సిఎం అతిశీని కూడా ఓడించారు.

రాజకీయాల్లో హీరియిజం ఉండాలి. శత్రువును ఎదుర్కొనే ధైర్యం ప్రదర్శించాలి. కానీ అలాంటివేవీ కేజ్రీవాల్ చేయలేదు. రాజకీయాల్లో అవినీతి అంతం ఆవాలంటే ఆప్ రావాలన్న పార్టీగా గుర్తింపు తెచ్చుకున్న ఆప్ అనతి కాలంలోనే అవినీతి పార్టీగా ముద్ర వేసుకుంది. ఈ క్రమంలో ఢిల్లీలో ఓటమి అన్నది కేజ్రీవాల్ స్వయంకృతం. నిజాయితీగా ఢిల్లీలో పాలన చేసివుంటే ఆయన ప్రతిభ ఇనుమడించేది. ప్రజలు ఆదరించేవారు. కానీ అది వదిలిపెట్టి దేశమంతా తిరిగి, తానే ప్రధాని కావాలన్న దురాలోచనలో రాజకీయాలు చేసి చతికిలపడ్డ తీరు..భారత రాజకీయాల్లో ఓ గుణపాఠం లాంటివి. అవినీతిపై పోరాటంలో కాంగ్రెస్‌పై యుద్ధం ప్రకటించిన కేజ్రీవాల్..అనతి కాలంలోనే దేశ ప్రజల మనసులు గెల్చుకున్నారు. ప్రజలు రాజకీయ నాయకుల అవినీతి పట్ల ఎంత అసహ్యంగా ఉన్నారనడానికి కేజ్రీవాల్ ఎదుగుదలే కారణం. కానీ అనతి కాలంలోనే కేజ్రీవాల్ నిజస్వరూపం బయటపడింది. ఆయన ముసుగు తొలగింది. అవినీతికి కేంద్రంగా కేజ్రీవాల్ రాజకీయాలు నడిచాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఇందుకు పరాకాష్ట. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో కలసి అవినీతి స్కామ్‌లో ఇరుక్కోవడం ఆయన పతనానికి నాంది పలికింది. అలాగే తన ఇంటిని వందల కోట్లతో అద్భుతంగా శీష్‌మహల్‌గా మార్చుకున్న తీరు ఆయన ప్రతిష్టను దిగజార్చింది. కాంగ్రెస్ అవినీతిని వ్యతిరేకించిన కేజ్రీవాల్... కాంగ్రెస్ పంచనే చేరారు. ఇవన్నీ గమనిస్తూ వచ్చిన ప్రజలు రాజకీయాల్లో అబద్దాలుచెప్పే వ్యక్తిగా గుర్తించారు. అబద్దాలుచెప్పేవారిని ప్రజలు పెద్దగా పట్టించుకోరు. కానీ నిజాయితీగా ఉంటాననంటూ అబద్దాలుచెబితే మాత్రం సహించరు. నిప్పులేనిదే పొగరాదన్నట్లు ...కేంద్రం ఎంతగా కక్షకట్టి కేసులు పెట్టినా.. అవినీతి లేనిదే కేసులు చుట్టుకోవు. మోడీని నిందించినంత మాత్రాన తన అవినీతిని కప్పిపుచ్చు కోలేరు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ పార్టీకి కూడా గుణపాఠం లాంటివే. తన రాజకీయ ధోరణిని కాంగ్రెస్ మార్చుకోవాల్సి ఉంది. కుటుంబ రాజకీయాలు చేసినా, ప్రజాస్వామ్య బద్దంగా నడుచుకోవాల్సి ఉంది. ఈ క్రమంలో కేజ్రీవాల్ ఎంతగా ఇప్పుడు అరిచి గీపెట్టినా ప్రజలు ఇకముందు నమ్ముతారని అనుకోవడానికి లేదు. గెలుపు కోసం అవినీతి వ్యతిరేక పోరాటాన్ని పక్కన పెట్టిన కేజ్రీవాల్, ఉచిత పథకాలతో ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నంలో రాజకీయాలు మొదలు పెట్టారు. అవినీతి వ్యతిరేక రాజకీయాలు పక్కన పోయాయి. కేవలం తన స్వార్థ రాజకీయాలతో దేశ ప్రధాని కావడమే లక్ష్యమన్న రీతిలో ముందుకు సాగారు. పరమపద సోపాన పటంలో పెద్దపాము మింగితే పడ్డట్లుగా కిందపడ్డారు. ఇప్పుడు ఆయన అవినీతి వ్యతిరేక మాటలు చెబితే ఇక ప్రజలు నమ్మరు. ఏం చెబితే , ఏం చేస్తే రాకీయంగా ఎదుగగలమో కొత్తగా ఆలోచించాలి. అవినీతికి సంబంధించి మాట్లాడితే ప్రజలు ఛీత్కరించే పరిస్థితి వచ్చింది. దీంతో ఇప్పుడు కేజ్రీవాల్ పతనం కూడా ఓ రాజకీయ గుణపాఠంగా చూడాలి.

# అక్రమ వలసదారులను వెనక్కి పంపితే తప్పా..?

### - ట్రంప్ తీరుతో మోడీని వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ - విదేశాంగ విధానం తెలియని కాంగ్రెస్ నేతలు

**వాషింగ్టన్,ఫిబ్రవరి8:** అమెరికాలో అక్రమంగా తిష్టవేసిన వివిధ దేశాల వారిని గుర్తించి వెనక్కి పంపించే విషయంలో అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న చర్యలపై విమర్శలు రావడం సహజం. వీరంతా వీసా తీసుకుని అక్కడ తిష్టవేసిన వారు కాదు. మెక్సికో నుంచి నదులు, పర్వతాలు దాటి అక్రమంగా చేరినవారు మాత్రమే. ఇలాంటివారికి ఆ దేశం ఎందుకు గుర్తిస్తుందన్నదే ప్రశ్న. మనదేశంలో అయితే రోహింగ్యాలు, లేదా బంగ్లాదేశీలు చేరితే మనం ఊరుకుంటాం . కానీ ఇతరదేశాలు ఊరుకోవని గుర్తించాలి. అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించ డానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్న తీరును అభినందించాల్సిందే. అక్రమంగా తిష్టవేసిన వారు ఏదేశం వారైన వెళ్లగొట్టినప్పుడు వెళ్లకతప్పదు. దీనిని కూడా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. అమానుషమని గొంతు చించుకుంటోంది. మన విదేశాంగ విధానమేంటని ప్రశ్నిస్తోంది. ప్లకార్డులు పట్టుకుని పార్మలెంట్ ముందు గగ్గోలు పెడుతోంది. అమెరికా నుంచి అక్రమంగా గెంటేసి వారి జాబితాలో భారత్‌తో పాటు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారు కూడా ఉన్నారు. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానంలో తొలుత 104 మందిని అమృత్‌సర్‌కు పంపించారు.

## మోడీ రాజకీయాలతో

# చిత్తయిన కేజ్రీవాల్

### సొంత నియోజకవర్గంలోనే ఓటమి చెందేలా వ్యూహాలు

### మోడీని ఎదరించాలని చూసి దెబ్బతిన్న ఆమ్ ఆద్మీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8:** రాజకీయాల్లో ఎత్తులు పై ఎత్తులు..వ్యూహాలు, ప్రతి వ్యూహాలు సహజం. ఎదుటి పార్టీని బట్టి వ్యూహాలు పన్నాలి. అలా రాజకీయాలను మలుపుతిప్పడంతోనే అధికారం సాధ్యం. బిజెపి ఇప్పుడు ఇదే ఎత్తుగడలతో పనిచేస్తోంది. బిజెపి ఎక్కడా మడికట్టుకుని పాతకాలపు బూజుపట్టిన సిద్ధాంతాలతో లేదు. మోడీ అధికారం చేపట్టాక, రాజకీయాల గతిని మార్చారు. అందుకే ఆప్‌ను దెబ్బ కొట్టేందుకు తిరుగలేని వ్యూహం రచించారు. అవినీతి వ్యతిరేక నినాదంతో వచ్చిన కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయే వరకు వేచిచూసింది. అక్కడి నుంచే ఇక ఎదురుదాడితో రాజకీయం మొదలు పెట్టి, ఢిల్లీలో తిరుగులేని దెబ్బ కొట్టింది. బెంగాల్లో అనుసరించిన వ్యూహాన్ని బిజెపి ఢిల్లీలో అనుసరించింది. మమతా బెనర్జీ బెంగాల్లో గెలిచినా, ఎమ్మెల్యేగా ఓడారు. ఆమెను కదలకుండా చేయడంలో వ్యూహం పన్నారు. ప్రచారంలో దూకుడు ప్రదర్శించకుండా చేశారు. ఇప్పుడు కేజ్రీవాల్ విషయంలో అదే చేశారు. కేజ్రీవాల్‌ను ఓడించేందుకు వేసిన ఎత్తులు ఫలించాయి. వ్యూహాలు అనుకూలించాయి. ఆమ్ ఆద్మీ పేరుతో నేనో సామాన్యుడిని.. మీలో ఒకడినంటూ రాజకీయాల్లోకి వచ్చి.. ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో వరుసగా మూడు సార్లు గెలిచి.. ముఖ్యమంత్రిగా పనిచేసిన అరవింద్ కేజీవ్రాల్ మరో సామాన్యుడి చేతిలో ఓడిపోయారు. ఢిల్లీ సీఎంగా ఉంటూ.. జాతీయ రాజకీయాల్లో మోదీని నిలువరించే నాయకుడిని తానేనంటూ దేశ వ్యాప్తంగా ఆప్‌ను విస్తరించే పనిలో పడ్డారు. ఢిల్లీ తర్వాత పంజాబ్‌లో ఆప్‌ను అధికారంలోకి తీసుకొచ్చి దేశం దృష్టిని ఆకర్షించారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలు కాంగ్రెస్‌ను కాదని, తనకు మద్దుతు ఇచ్చేలా రాజకీయ వ్యూహాలు పన్నారు. చివరికి మోదీ పన్నిన వ్యూహంలో చిక్కుకున్నారు. న్యూఢిల్లీ శాసనసభ స్థానం నుంచి వరుసగా మూడుసార్లు విజయం సాధించిన అరవింద్ కేజీవ్రాల్.. నాలుగోసారి అదే నియోజవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. తన ప్రత్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్‌పై స్వల్ప తేడాతో ఓటమి చెందారు. తక్కువ మెజార్టీతో ఓడిపోయినప్పటికీ ఆప్‌కు గట్టి ఎదురుదెబ్బగా చూడాల్సి ఉంటుంది. తనను చూసి మిగిలిన 69 మంది ఆప్ అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేసిన కేజీవ్రాల్.. తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం బిగ్ షాక్‌గా చెప్పుకోవాలి. ముఖ్యంగా ఢిల్లీలో అధికారంలోకి రావడంతో పాటు కేజీవ్రాల్‌ను ఓడించాలని మోదీ టా÷-గ్గ÷ట్‌గా పెట్టుకున్నారు. బయటకు చెప్పకపోయినప్పటికీ కేజీవ్రాల్‌ను రాజకీయంగా దెబ్బతీయాలంటే ఆయన సొంత నియోజకవర్గంలో ఓడించాలని టా÷-గ్గ÷ట్ ఫిక్స్ చేసి మరీ కేజీవ్రాల్‌ను ఓడించారనే ప్రచారం జరుగుతోంది. కేజీవ్రాల్ దేశ వ్యాప్తంగా తన పార్టీని విస్తరించే పనిలో మోదీని టార్గెట్ చేశారు. పరుష పదజాలంతో కేంద్రప్రభుత్వాన్ని టార్గెట్ చేయడంతో పాటు.. ముఖ్యంగా మోదీపై పదునైనా విమర్శలు చేసేవారు. కాంగ్రెస్ పరిస్థితి ప్రస్తుతం అంతంత మాత్రంగానే ఉండటంతో ఢిల్లీలో ఈసారి గెలిస్తే దేశ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనలో కేజీవ్రాల్ ఉన్నారు. కాంగ్రెస్ లేకుండా అన్ని ప్రాంతీయ పార్టీలతో కలిపి ఓ కూటమిని ఏర్పాటుచేయాలనే ప్లాన్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కేజీవ్రాల్‌ను ఎమ్మెల్యేగా తన సొంత నియోజవకర్గంలో ఓడించాలనే లక్ష్యంతో పర్వేష్‌ను రంగంలోకి దింపారు. మోదీ తన లక్ష్యసాధనలో సక్సెస్ అయినట్లు ప్రస్తుతం ఫలితాల సరళి చూస్తే అర్థమవుతోంది. విద్యావంతులు, ఉద్యోగులు ఓట్లు వేసే పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులోనూ కేజీవ్రాల్ వెనుకబడ్డారు. ఆ తర్వాత ఈవీఎంల ఓట్ల లెక్కింపులో రెండు, మూడు రౌండ్లు స్వల్ప మెజార్టీ కనబర్చినప్పటికీ రెండు నుంచి మూడు వందలకు మించి అధిక్యం కనబర్చలేదు. మొత్తం 13 రౌండ్లకు గానూ మొదటి రౌండ్‌లో కేజీవ్రాల్‌పై పర్వేశ్ 74 ఓట్ల మెజార్టీ సాధించారు. రెండో రౌండ్‌లో కేజీవ్రాల్ 328 ఓట్లు ఎక్కువ సాధించారు. దీంతో కేజీవ్రాల్ స్వల్ప అధిక్యాన్ని కనబర్చారు. మూడో రౌండ్‌లో కేజీవ్రాల్ దాదాపు 90 ఓట్లు పర్వేష్‌పై ఎక్కువుగా సాధించారు. ఆ తర్వాత నాల్గవ రౌండ్ పర్వేష్ అధిక్యం సాధించగా.. ఐదో రౌండ్‌లో కేజీవ్రాల్ అధిక్యాన్ని సాధించారు. ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పదో రౌండ్‌లో పర్వేష్ అధిక్యాన్ని సాధించారు. దీంతో పది రౌండ్లు ముగిసే సమయానికి పర్వేష్ .. కేజీవ్రాల్‌పై 1844 ఓట్ల అధిక్యాన్ని కనబర్చారు. మిగిలిన మూడు రౌండ్ల లెక్కింపు తర్వాత పర్వేష్ స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.

## ఆప్ ఓటమి స్వయంకృతమన్న ఆమ్ ఆద్మీ

### కేజ్రీవాల్‌అ వినీతే కొంపముంచిందన్న హజారే

**ముంబయి,ఫిబ్రవరి8:** ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై అన్నా హజారే స్పందించారు. అధికార దాహంతోనే మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ హోరే ఓడిపోయారని ధ్వజమెత్తారు. కేజీవ్రాల్‌పై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయన్నారు. లిక్కర్ స్కామ్‌తో కేజీవ్రాల్ అప్రతిష్ఠపాలయ్యారని, అందుకే ఆప్ ను ప్రజలు ఓడించారరని దుయ్యబట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి దూసుకుపోతోంది. ఇప్పటివరకు జరిగిన ఓట్ల లెక్కింపులో బిజెపి మ్యాజిక్ ఫిగర్ 36 దాటింది. ప్రస్తుతం బిజెపి 46స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతుండగా అధికార పార్టీ ఆప్ 24 సీట్లలో ముందంజలో ఉంది. కేజ్రీవాల్‌తో పాటు సిఎం అతిషి కూడా ఓటమి చెందారు. ఈ క్రమంలో సామాజిక కార్యకర్త అన్నా హజారే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమిపై స్పందించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తికి మంచి క్యారెక్టర్ ఉండాలని, మంచి ఆలోచనపరులనే ప్రజలు ఎన్నుకుంటారరంటూ మాజీ సీఎం అరవింద్ కేజీవ్రాల్ పార్టీ ఓటమిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఎప్పటినుంచో ఎన్నికల విషయంపై కేజీవ్రాల్ ను హెచ్చరించినా, వాటిని పెడచెవిన పెట్టారని.. దాని ఫలితమే ఇదన్నారు అన్నా హజారే. ఎన్నికల్లో పోటీ చేయడంపై పలుమార్లు హెచ్చరించాను. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థికి మంచి వ్యక్తిత్వంతో పాటు, మంచి ఆలోచనలు ఉండాలని నేను భావిస్తాను. వ్యక్తికి సంబంధించిన క్లీన్ ఇమేజ్ ఉండాలి. లేకపోతే ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఆప్ నేతలు అవినీతి ఆరోపణల్లో చిక్కుకుని జైలుకు వెళ్లారు. ఇలాంటివి ఉండకూడదని చాలా కాలం నుంచి చెబుతున్నాను.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101